క్లుప్తంగా

సాగునీటి కోసం రైతుల ఆందోళన



జలదంకి: మండలంలోని చినక్రాక రిజర్వాయర్ కావలి కాలువ వద్ద సోమవారం రైతులు తమ పంట పొలాలు ఎండుతున్నాయని ఆర్ అండ్‌బీ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. సుమారు మూడు గంటల సేపు ట్రాఫిక్‌ను ఆపి తమకు సాగునీరు ఇవ్వాలని నినాదాలు చేశారు. మండలంలోని చినక్రాక, కోదండరామపురం, బీకే అగ్రహారం, వేములపాడు గ్రామాల్లో దాదాపు 600 ఎకరాల వరకు వరి పంట నీరు లేక ఎండుతుందని సోమశిల అధికారులకు తెలిపినా పటించుకోలేదని రైతులు తెలిపారు. జలదంకి ఎస్సై ఆదిలక్ష్మి, తహసీల్దార్ పద్మావతి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడడంతో నిరసన విరమించారు.

9న నేలతల్లికి నమస్కారం

ఉదయగిరి: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి–నా దేశం, నేలతల్లికి నమస్కారం కార్యక్రమాలను ఈ నెల 9 నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామ పంచాయతీలో నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.మల్లికార్జునరావు సూచించారు. సోమ వారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో రోజు వారీ కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటడం, శిలాఫలకాలు ఏర్పాటు, ప్రతిజ్ఞ చేయించడం తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, నాగూర్‌బీ, శ్రీనివాసులు, చినబాబు, కరిముల్లా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంటలు పరిశీలించి శాస్త్రవేత్తల బృందం



వెన్నవాడలో వరి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు, వెన్నవాడ గ్రామాల్లో సాగులో ఉన్న వరి పంటను జిల్లా వనరుల కేంద్రం ప్రాజెక్ట్ అధికారి జి శివన్నారాయణ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం సోమవారం క్షేత్ర పరిశీలించింది. వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త మధుసూదన్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ వరి పైరులో కేఎన్‌ఎం 1638 రకం చివర్లు ఎండిపోయే విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిగుబడిలో దీని ప్రభావం ఉండబోదని తెలిపారు. అయితే పొట్ట దశలో ఒక్కో ఎకరానికి 15 కిలోల చొప్పున ఎంఓపి చల్లాలని రైతులకు సూచించారు. ఆత్మకూరు ఏడీఏ దేవసేన, ఏఓ కిషోర్ బాబు, వీఏఏలు యస్థానీ దీప పాల్గొన్నా రు.

వేరుశనగ పంట పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని పొంగూరులో సాగులో ఉన్న వేరుశనగ పంటను వ్యవసాయశాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. శివనారాయణ, మధుసూదన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ వేరుశనగలోని పచ్చదోమ, అకుమచ్చ తెగులును గమనించామన్నారు. ఏఓ రామ్మోహన్, వీఏఏ పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం చక్రాలకుర్చీ బహూకరణ



కేవీఆర్‌బాబుకు చక్రాల కుర్చీని అందజేస్తున్న సక్షం ప్రతినిధులు

కావలి: ఆర్టీసీలో ప్రయాణించే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం దివ్యాంగ సంస్థ 'సక్షం' కావలి శాఖ ప్రతినిధులు సోమవారం చక్రాల కుర్చీ బహూకరించారు. సక్షం రాష్ట్ర శాఖ సంఘటనా కార్యదర్శి కృష్ణమోహన్ చక్రాల కుర్చీని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కేవీఆర్‌బాబుకు అందజేశారు. కేవీఆర్ బాబు మాట్లాడుతూ వృద్ధ, దివ్యాంగ ప్రయాణికులు బస్టాండ్ ఆవరణ లోపలికి వచ్చేందుకు, బయటకు తీసుకెళ్లేందుకు వీలుగా చక్రాల కుర్చీని సమకూర్చిన సక్షం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్షం రాష్ట్ర కోశాధికారి రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె మాధవరెడ్డి, కార్యదర్శి రంగయ్య, నేత్ర ప్రముఖ్ వై లక్ష్మీనారాయణ, కావలి శాఖ ప్రతినిధులు మంగళగిరి వేణుగోపాలరావు, నాగమణి, ఆర్టీసీ సిబ్బంది ఎం.రామకృష్ణ, డి.రవిప్రకాష్, షేక్‌మస్తాన్, కేవీ రమణయ్య, పీవీ మోహనరావు, పి చెంచురామయ్య పాల్గొన్నారు.

ట్రెయినీ కలెక్టర్ తనిఖీ

సంగం: తహసీల్దారు కార్యాలయాన్ని ట్రెయినీ కలెక్టర్ సంజనా సింహా సోమవారం సందర్శించారు. కార్యాలయంలో పలు రికార్డులు గురించి తహసీల్దారు నాగరాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ అంశాలను తెలుసుకునేందుకు రావడం జరిగిందని ఆమె తెలిపారు.

జోరుగా జూద క్రీడలు

కావలి పట్టణంలో జూద క్రీడలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఏడాది క్రితం వరకు కూడా నంబర్లు, మట్కా జూదం ఆట నిర్వాహకులపై, ఆటగాళ్లపై ఉక్కుపాదం మోపిన పోలీసులు, వాటి అవశేషాలు కూడా లేకుండా అణచివేసేందుకు కఠిన చర్యలు తీసుకున్నారు. ఇటీవల కాలంలో పోలీసుల ఉదాసీన వైఖరి కారణంగా మళ్లీ జూద క్రీడలు జోరందుకున్నాయి. ఈ జూద క్రీడలను ఆడించేందుకు పట్టణంలో వంద మందికి పైగా బుకీలు ఉన్నారు. మరో వైపు బెట్టింగ్‌లు కూడా సాగుతున్నాయి.

కావలి పట్టణానికి చెందిన ఓ యువకుడు ఈ జూదం నిర్వహిస్తుండేవాడు. బాగా సంపాదించి ఖుషీగా జీవితాన్ని ఎంజాయ్ చేస్తుండేవాడు. అయితే ఒకసారి పెద్ద మొత్తంలో డబుల్ నంబర్‌పై ఒకడు బెట్టింగ్ పెట్టాడు. ఆ నంబర్ విజేతగా ప్రకటించారు. ఇక అంతే లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వచ్చింది. దీంతో భార్య వద్ద ఉన్న నగలు, ఇంటిని అమ్మేసి కట్టాడు. చేతిలో చిల్లి గవ్వలేక కుటుంబ పోషణకు భవన నిర్మాణ పనుల్లో చేసే రాడ్ బెండింగ్ పనులకు దినసరి కూలీగా పోతున్నాడు.

- కావలి కేంద్రంగా నంబర్లు, మట్కా
- ఆడిస్తున్న బుకీలు, ఆటలపై బెట్టింగ్‌లు
- గతంలో జూద క్రీడలపై ఉక్కుపాదం
- ప్రస్తుతం విచ్చలవిడిగా సాగుతున్న వైనం

కావలి: కావలి కేంద్రంగా నంబర్లు, మట్కా జూదం మళ్లీ ఊపందుకుంది. కొంత కాలం వరకు జూద క్రీడలపై పోలీసులు ఉక్కుపాదం మోపిన క్రమంలో కనుమరుగైంది. తాజాగా మళ్లీ విచ్చలవిడిగా జరుగుతోంది. పట్టణంలో మానస సెంటర్, జెండాచెట్టు సెంటర్, దేవి థియేటర్ రోడ్డు, రైల్వేస్టేషన్ సెంటర్, ఒంగోలు బస్టాండ్ సెంటర్, వాయునందన ప్రెస్‌వీధి, రామ్మూర్తిపేట, పాతూరు, కచ్చేరిమిట్ట, తుపాన్‌నగర్, ఇందిరానగర్, వెంగళరావునగర్, వైకుంఠపురం తదితర ప్రాంతాల కేంద్రంగా నెంబర్ల జూదం ఆట నడుస్తోంది. సాధారణ వ్యక్తుల నుంచి వివిధ వృత్తుల్లో గుర్తింపు ఉన్న వారు కూడా నంబర్లు రాసుకునే బుకీలుగా వ్యవహరిస్తున్నారు. ఈ నంబర్ల జూదం నిర్వహించే బుకీలు చాలా మంది ఆర్థికంగా కొంత మేరకు నిలదొక్కుకున్నారు. కొందరు ఆర్థికంగా సర్వనాశం అయిపోయారు. ఇక జూదం ఆడేవారు అయితే చితికిపోయారు.

అనేక పేర్లతో జూద క్రీడలు

నంబర్లాట, మట్కా, బ్రాకెట్ నంబర్లు, కళ్యాణ్, రాజ్‌ధాని... ఇలా పలు రకాల పేర్లతో ముంబయి కేంద్రంగా జూద క్రీడలు జరుగుతుంటాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక నంబర్‌పై బెట్టింగ్ కాస్తారు. అంటే 0 నుంచి 9 వరకు. ఆ నంబర్లపై నగదు ఇచ్చిన వారికి 12 గంటల తర్వాత గెలిచిన నంబర్‌ను ప్రకటిస్తారు. దీనిని ఓపెనింగ్ నంబర్ అంటారు. గెలిచిన నంబరుపై రూ.100 బెట్టింగ్ పెడితే.. రూ.400 ఇస్తారు. మళ్లీ సాయంత్రం 6 గంటల వరకు రెండు నంబర్లపై బెట్టింగ్ పెడుతారు. అంటే 1 నుంచి 99 వరకు.. దీనిని క్లోజింగ్ అంటారు. రెండు నెంబర్లపై బెట్టింగ్ పెట్టి విజేతకు రూ.100లకు రూ.8000 ఇస్తారు. ముంబయి కేంద్రంగా జరిగే ఈ జూదంలో స్థానికులు కొందరు బుకీలుగా వ్యవహరిస్తున్నారు.

RAJDHANI MATKA LIFETIME CHART

JODI TOTAL	OPEN TO CLOSE(OTC)	JODI DIFFERENT	OPEN TO CLOSE(OTC)
0/5	1638	0/5	4927
1/6	2749	1/6	3816
2/7	3850	2/7	2705
3/8	4961	3/8	1694
4/9	5072	4/9	0583

'రాజ్‌ధాని' నంబర్లాట జూదం ఆడే వారి ఉండే గెస్సింగ్ చార్ట్

Kalyan Matka Chart Result

Mon	Tue	Wed	Thu	Fri	Sat
59	18	99	**	65	78
22	08	96	31	75	10
53	22	96	56	24	32
10	94	91	94	32	35

ఫలితాల చార్ట్

నిర్వాహకులే యజమానులు

వాస్తవానికి జూద క్రీడలు నిర్వహించే వారే యజమానులు. అయితే ఫలితాలు మాత్రం ఆన్‌లైన్‌లో ముంబయి నుంచి వెలువడే నంబర్లను బట్టి విజేత నంబర్లుగా ప్రకటిస్తారు. బుకీలు తాము యజమానులు కాదు.. కమీషన్ ఏజెంట్లు అని చెప్పుకుంటారు. సింగిల్ నంబర్ కానీ, డబుల్ నంబర్ కానీ వాటిపై బెట్టింగ్ కట్టిన నెంబర్, బెట్టింగ్ మొత్తం రాసి చిన్న స్లిప్పు ఇస్తారు. బెట్టింగ్ పెట్టిన నంబరు రాకపోతే ఆ నగదును వారు తమ జేబుల్లో వేసుకుంటారు. వస్తే మాత్రం బుకీనే నగదును చెల్లించుకోవాలి. ఇలా నంబర్ గెలవడం అనేది చాలా తక్కువగా జరుగుతోంది.

గెస్సింగ్ నంబర్ల చార్ట్‌తో కొత్త రకం మోసం

KALYAN MATKA LIFETIME TRICK

KALYAN MORNING, KALYAN MATKA, KALYAN NIGHT

JODI TOTAL ANK	OPEN TO CLOSE	JODI DIFFERENCE ANK	OPEN TO CLOSE
0/5	6207	0/5	5162
1/6	3401	1/6	8790
2/7	1894	2/7	6207
3/8	6739	3/8	8642
4/9	2078	4/9	3125

WWW.SATTAMATKAGODS.NET - PRESENTED JODI TOTAL AND JODI DIFFERENCE FROM 4 ANK OPEN TO CLOSE NUMBER. DAILY PLAY AND EARN MONEY FROM KALYAN SATTA MATKA...

విజేతయ్యే నంబర్లను ఊహించే చార్ట్

KALYAN SATTA MATKA LIFETIME CHART

JODI DIFFERENT	NEXT DAY - 4 ANK OPEN TO CLOSE
0/5	1638
1/6	2749
2/7	3805
3/8	4916
4/9	0527

THIS CHART HELPS YOU TO WIN KALYAN MATKA GAME.

'కళ్యాణ్' జూదం ఆడే వారి వద్ద ఉండే చార్ట్

నలుగురిని అరెస్ట్ చేశాం

కావలి పట్టణంలో సింగిల్ నంబర్లు, మట్కా జూదం నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను ఇటీవల అరెస్ట్ చేశాం. సింగిల్ నంబర్లాటపై నిఘా పెడుతాం. ఇక ఆడించాని, ఆడినా కఠిన చర్యలు తీసుకుంటాం.

– షేక్ జమాల్, ఎస్ఐ, కావలి పట్టణ పోలీస్ స్టేషన్

ఏ రోజు ఏ పూట ఏ నంబర్ విజేతగా వస్తోందో తెలియజేసే గెస్సింగ్ నంబర్లు ఉండే చార్ట్ అంటూ మరో కొత్త రకం మోసం ఈ జూదంలో ఉండడం గమనార్హం. గెస్సింగ్ నంబర్లతో ఉండే చార్ట్‌ను నంబర్లాట ఆడే జూద వ్యవసనపరులు తాళపత్ర గ్రంథం మాదిరిగా అపురూపంగా అత్యంత జాగ్రత్తగా భద్రపరుచుకుంటారు. ఆ చార్ట్‌ను ఇంటర్నెట్ నుంచి తీసుకొంటారు. ఈ జూదంలో బాగా తల పండిన వారు కూడా తమకు తామే స్వతహాగా చార్ట్‌ను తయారు చేసుకొంటారు. అంటే ఏడాది, నెల, వారం, తేదీ, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఆ రోజు మొదటి నంబర్ విజేత ఏది, రెండు నంబర్లు విజేత ఏది అన్ని గెస్సింగ్ చేస్తుంటారు. ఈ జూదంలో బుకీలు కొందరు శ్రీమంతులు అయితే.. మరి కొందరు ఆస్తులు అమ్ముకుని కట్టి రోడ్డున పాలైన వారు కావలి పట్టణంలో కోకొల్లలుగా ఉన్నారు.

ఏడాది క్రితం వరకు పోలీసు కట్టడి ఎలా చేశారంటే...

ఈ నంబర్ల మట్కా ఆటతో అనుబంధం ఉన్న వారిని అదుపులోకి తీసుకున్న ఒకటో పట్టణ పోలీసులు వారిపై తమ విధులకు ఆటంకం కల్పించారనే అంశాన్ని జోడించి కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. జూదం ఆడుతుంటే సమాచారం అందుకుని అదుపులోకి తీసుకోవడానికి వెళ్లిన తమపై బుకీలు తిరగబడ్డారని, కొట్టారని, పారిపోవడానికి ప్రయత్నించి తోసేశారని పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో పోలీసులే బాధితులుగా ఫిర్యాదు చేయడం, పోలీసులే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టులు చేశారు. వీరిపై రౌడీషీట్‌లు కూడా ఓపెన్ చేయడానికి కూడా పోలీసులు సన్నాహాలు చేయగా, అవి అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో కావలి పట్టణంలో మట్కా నెంబర్ జూదం ఆడించే వారితో పాటు , ఆడే వారిలో కూడా వణుకు పుట్టింది.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

సంగం: మండలంలోని జెండాదిబ్బ సచివాలయం పరిధిలో మంగళ, బుధవారాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగంశంకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, సర్పంచ్, సొసైటీ చైర్మన్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ముఖ్య నాయకులతో పాటు సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

వలంటీర్ల భర్తీకి ఇంటర్వ్యూ



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

ఉదయగిరి: మండలంలోని దాసరపల్లి, జి.చెరువుపల్లి పంచాయతీల్లో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ల పోస్టుల భర్తీకి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అధికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూకు ముగ్గురు అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. వారికి ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావు, ఈఓపీఆర్డీ నరసయ్య అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ సహాయకులు గోపి, సమ్మద్ పాల్గొన్నారు.

అల్లూరులో..

అల్లూరు: మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు వలంటీర్ల పోస్టులకు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి సోమవారం ఇంటర్వ్యూలను నిర్వహించారు. అల్లూరు–11, అల్లూరు–31, పురిణి 1, వెస్ట్ గోగులపల్లి 1 పోస్టులకు 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారికి త్వరలోనే నియామక ఉత్తర్వులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వీరేంద్ర పాల్గొన్నారు

స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం



ఆర్డీఓకు స్పందనలో అర్జీ అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు: స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను ఆన్‌లైన్‌లో పొందుపరచడంతో పాటు సమస్యలకు సత్వరమే పరిష్కారం చేసేలా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణ కుమారి తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన అర్జీల పరిష్కారానికి ఆమె సూచనలు చేశారు. పట్టణంలోని శ్రీమన్నారాయణ పాఠశాల సమీపంలో నాగులపాడు మార్గంలో మద్యం దుకాణం వద్ద మందుబాబులు రభస చేస్తున్నారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు సంబంధిత పాఠశాల నిర్వాహకులు ఆర్డీఓకు అర్జీ అందజేశారు. స్పందించిన ఆమె పోలీసు, సెబ్ అధికారులకు ఆ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుభద్ర, పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ జయచంద్ర, సీడీపీఓ జైనకుమారి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళులు



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కావలి: పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నివాళులర్పించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటర్, ఎంఎం హాలులో గద్దర్ ఎన్నో పాటలు పాడి విద్యార్థులను ఉత్తేజ పరిచారన్నారు.

గద్దర్ మరణం విచారకం

తాడిత, పీడిత ప్రజల కోసం పాటల తూటాలు కురిపించిన ప్రజా గాయకుడు గద్దర్ మరణం విచారకమని వైఎస్సార్‌సీపీ కార్మిక విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి కుందుర్తి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన పాటలతో దశాబ్దాల పాటు ప్రజల్లో ప్రభావవంతమైన సామాజిక చైతన్య స్ఫూర్తిని రగిల్చిన సాంస్కృతిక, సాహిత్య వారధి ప్రజా గాయకుడు దగ్గర్ అన్నారు. గద్దర్‌ను కావలికి నాలుగు సార్లు తీసుకొచ్చానని, తన పెద్ద కుమార్తెకు వెన్నెల అని గద్దర్ పేరు పెట్టారని వెల్లడించారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ



జలదంకి: జలదంకి ఎస్సైగా పి.ఆదిలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై జలదంకికి వచ్చారు. జలదంకిలో పనిచేస్తున్న ఎస్సై వీరేంద్రబాబు నెల్లూరు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైను ఏఎస్సై హరిబాబు, సిబ్బంది అభినందించారు. ఎస్సై ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

ఎన్‌జీఓ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఆత్మకూరు: ఏపీ ఎన్‌జీఓ సంఘం 21వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో జరగనున్న క్రమంలో సంబంధిత మహాసభల వాల్‌పోస్టర్లను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా, పలువురు మంత్రులు పాల్గొంటారని అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓ అసోసియేషన్ ఆత్మకూరు తాలుకా కార్యవర్గ సభ్యులు బి శైలజ, బి చంద్రశేఖర్, సుప్రియ, కె గోవర్ధన్, కె ఉత్తయ్య, ఆర్‌వీ సుబ్బయ్య, సోమశిల ప్రాజెక్ట్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి జి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చెర్లోయడవల్లి సర్పంచ్ పదవికి 19న ఎన్నిక

ఆత్మకూరురూరల్: మండలంలోని చెర్లోయడవల్లిలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి ఈ నెల 19న ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మహిమలూరు పంచాయతీ 7వ వార్డు సభ్యుని ఎన్నిక కూడా అదే రోజు జరుగుతుందన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చన్నారు. 11న స్క్రూటినీ, 14న ఉప సంహరణతో పాటు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. పోటీ ఉంటే 19న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. అవసరమైతే 20న రీపోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

అనుమసముద్రంపేట: మండలంలోని పలు పంచాయతీల్లో వార్డు పదవులకు మంగళవారం నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారని ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. చిరమన 3వ వార్డు, వేల్పులగుంట 2, 3 వార్డులు, జమ్మవరం 10వ వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పంచాయతీల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు.

అనంతసాగరంలో..

చేజర్ల (సోమశిల): అనంతసాగరం మండలం మినగల్లు పంచాయతీ 8వ వార్డు ఉప ఎన్నికకు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ మధుసూదనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 19న ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

చేజర్లలో

మండలంలోని మాముడూరు పంచాయతీ 1వ వార్డు, కోటితీర్థం 8వ వార్డు, పాతపాడు 5వ వార్డుకు ఈ నెల 19న ఉప ఎన్నికలు జరుగుతాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఇస్కపల్లిలో రెండు వార్డులకు..

అల్లూరు: మండలంలోని ఇస్కపల్లి పంచాయతీ శంభునిపాలెంలో ఖాళీగా ఉన్న 8, 9 వార్డు స్థానాలకు ఎన్నిక నిర్వహణకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎంపీడీఓ శ్రీదేవి తెలిపారు. ఇస్కపల్లి గ్రామ పంచాయతీలో నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు.

రెండు వార్డులకు ఎన్నికలు

కలిగిరి: మండలంలోని వెలగపాడు పంచాయతీ 5వ వార్డు (ఓసీ జనరల్) , వీర్నకొల్లు పంచాయతీ 3వ వార్డు (బీసీ జనరల్)కు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు సోమవారం తెలిపారు. వీర్నకొల్లు పంచాయతీ కార్యాలయంలో, వెలగపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

టీడీపీ అరాచక రాజకీయాలు

- చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్



ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నేతలు



వరికుంటపాడులో టీడీపీ వైఖరికి నిరసన..



కొండాపురంలో నిరసన..

ఉదయగిరి: టీడీపీ అధినేత చంద్రబాబుకు రాజకీయంగా మనుగడ లేదని అర్థం కావడంతో అరాచక రాజకీయాలకు పాల్పడుతున్నాడని వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడ్డాయి. పుంగనూరులో రెచ్చగొట్టే ప్రసంగంతో టీడీపీ నేతలు, కార్యకర్తలు పోలీసులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులకు పాల్పడ్డారన్నారు. అలజడులను సృష్టిస్తున్న చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు శాంతియుతంగా నిరసన తెలిపాయి. పుంగనూరు ఘటనపై సోమవారం ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి అధికారం రావడం కష్టమని వివిధ సర్వేల్లో వెల్లడవుతున్న నేపథ్యంలో సహనం కోల్పోయి భౌతికదాడులకు ఉసికొల్పుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లు చెప్పారు. పార్టీ మండల కన్వీనరు అక్కి భాస్కర్‌రెడ్డి, జిల్లా కో–ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, వెంగళరెడ్డి, మూలే వీరారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, గొల్ల తిరుపతి, ఓబులరెడ్డి, ఏడుకొండలు, సుభానీ, మట్ల లక్ష్మయ్య, చెన్నకేశవులు ఉన్నారు.

వరికుంటపాడులో..

టీడీపీ ఆరాచకాలకు వ్యతిరేకంగా సోమవారం వైఎస్సార్ సీపీ నేతలు బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు నేతలు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా అధికారంలోకి రావడం కల్ల అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగేంద్ర, మండల కన్వీనరు ఎ బాలగురువారెడ్డి, నాయకులు కామేపల్లి వెంకటరత్నం, బి.శ్రీనివాసలు, మానం మస్తానయ్య, గంగవరపు పుల్లయ్య, బొమ్ము వెంకటరెడ్డి, ఎనుగు వెంకటేశ్వరరెడ్డి, నాగభూషణం, కాకి అంకయ్య పాల్గొన్నారు.

వింజమూరులో..

పుంగనూరు ఘటనపై స్థానిక బంగ్లా సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం చంద్రబాబు తీరును ఖండిస్తూ నిరసన తెలిపారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నేతలు గువ్వల కృష్ణారెడ్డి, మలిరెడ్డి విజయ్‌రెడ్డి, మద్దూరు బాబు తదితరులున్నారు.

చంద్రబాబు చేసేవి కుటిల రాజకీయం

కలిగిరి: చంద్రబాబు చేసేవి కుటిల, అరాచ రాజకీయాలని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి విమర్శించారు. పుంగనూరులో టీడీపీ వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు కలిగిరిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రెచ్చగొట్టడంతోనే టీడీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, నాయకులు పాలూరు కొండారెడ్డి, హజరత్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఖాజామెయినుద్దీన్, వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మోహన్, మాల్యాద్రిగౌడ్ పాల్గొన్నారు.

ఉనికి కోల్పోయి చంద్రబాబు అసహనం

దుత్తలూరు: రాజకీయంగా ఉనికి కోల్పోయిన చంద్రబాబు అసహనంతో అల్లర్లు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాడని పలువురు నాయకులు దుయ్యబట్టారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో టీడీపీ నాయకులు సృష్టించిన విధ్వంస కాండను నిరసిస్తూ సోమవారం దుత్తలూరు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సొసైటీ అధ్యక్షుడు తుమ్మల వెంగయ్యచౌదరి, మండ్ల శ్రీనివాసులు, జేసీఎస్ మండల కన్వీనరు శ్రీహరి నాయుడు, సొసైటీ డైరెక్టర్ దేవరపాటి సురేంద్రరెడ్డి, మండల నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సింగవరపు గంగాధరరెడ్డి, రంగయ్యనాయుడు, విజయ్, బంకా వెంగళరెడ్డి, తిరివీధి చెన్నకేశవులు, అశోక్, వనిపెంట మధు, చుండి చైతన్య, కదిరయ్య పాల్గొన్నారు.

బాబు తీరుపై పెల్లుబికిన ఆగ్రహం

జలదంకి: పుంగనూరులో టీడీపీ శ్రేణులు సృష్టించిన ఆగడాలపై మండలంలోని జలదంకి బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు వెళ్లిన ప్రతి చోటా టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ అల్లర్లు సృష్టించేలా చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సొంత మామనే వెన్నుపోటు పొడిచిన నరరూప రాక్షసుడని, పదవి కోసం రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నాడని మండిపడ్డారు. సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం జగ్గయ్య, పులిం బాబుల్‌రెడ్డి, గండు కృష్ణారెడ్డి, తమ్మినేని సతీష్, బోడిమండ్ల కృష్ణారెడ్డి, పసుపులేటి ప్రసాద్, వంటేరు చిన లక్ష్మీనరసారెడ్డి, గోసు మధు పాల్గొన్నారు.

గెలవలేమని నీచ రాజకీయాలు

కొండాపురం: వచ్చే ఎన్నికల్లో కూడా గెలవలేమని ఆందోళనతో చంద్రబాబు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కర్తం శ్రీనివాసులరెడ్డి, చిమ్మిలి రవీంద్ర అన్నారు. పుంగనూరు ఘటనపై సోమవారం కొండాపురంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య, రూపినేని అంకయ్య, విడవలపాటి మాల్యాద్రి, బ్రహ్మరెడ్డి, కమలాకర్, దావులూరి మాల్యాద్రి, చినకొండయ్య, పి.కమలాకర్, దార్ల గోపి, కోనేటి లక్ష్మణ్, యారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. గుడవళ్లూరు ఎంపీటీసీ చిన అంకయ్య, రామమూర్తి పాల్గొన్నారు.



వింజమూరు బంగ్లా సెంటర్‌లో..



కలిగిరిలో..



దుత్తలూరు సెంటర్‌లో..



జలదంకి బస్టాండ్ సెంటర్‌లో..

10న రెవెన్యూ, వలంటీర్ల సదస్సులు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్, జేసీఎస్ కన్వీనర్

ఆత్మకూరు: ఈ నెల 10న పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, వలంటీర్ల సదస్సులు జరుగుతాయని, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఉదయం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని, మధ్యాహ్నం 3 గంటలకు వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో మంత్రి సమీక్షిస్తారని వివరించారు. ఈ కార్యక్రమాలను పార్టీ క్యాడర్ సమష్టిగా జయప్రదం చేయాలని కోరారు.

చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా దాడులకు ఉసిగొల్పుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఉన్మాదిలా వ్యవహరిస్తున్నారని ఆయన వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని టీడీపీని రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేశారని ప్రస్తుతం అభద్రతా భావంతో ఉనికిని కాపాడుకునేందుకు విపరీత చర్యలకు పాల్పడడం సరికాదని హితవు పలికారు. రెండు రోజుల క్రితం పుంగనూరులో జరిగిన దాడుల్లో పోలీసుల రక్తం కళ్ల చూశారని ఇది ప్రభుత్వ ఉద్యోగులను ఎంతో కలచి వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, మహబూబ్‌భాషా, శివకోటారెడ్డి, పార్టీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, ఉల్సా పెంచలయ్య, కె చిన్నపరెడ్డి, రహీం, సయ్యద్ జమీర్, రిజ్వాన్, ఎన్ ప్రతాప్, ప్రసాద్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కె కిషోర్ పాల్గొన్నారు.